# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 01 నవంబర్ 2023


## జాతీయ సమైక్యతకు పాటుపడాలి : ఎస్పి

కడప క్రైం అక్టోబర్ 31, ప్రభాతవార్త



జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరు పాటు పడాలని ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ పిలుపు నిచ్చారు. దేశ సమగ్రతను కాపాడిని ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌బాయ్ జయంతిని పురస్క రించుకొని నగరంలో పరుగు పందెం ర్యాలీని ఎస్పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంగా భావించి దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని చెప్పారు. పలు పోరాటాలు చేసి స్వాతంత్ర్యం సాధించు కోవడంలో పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన దేశంలో ప్రజలంతా ముఖ్యంగా యువత ఐకమత్యం పాటించి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లా లని ఎస్పి కోరారు. ర్యాలీ పోలీస్‌పెరెడ్ మైదానం నుంచి ప్రారంభమై ఎన్టీఆర్‌సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్ ఎస్పి బంగ్లా మీదుగా పోలీసు గ్రౌండుకు చేరుకుంది. కార్యక్రమంలో కడప నగరంలోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మొండి బకాయిలు రెండు నెలల్లో రికవరీ చేయండి

### డిఆర్‌డిఏ పీడీ ఆనంద్‌నాయక్

కడప అక్టోబర్ 31, ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘాల్లో మొండి బకాయిలకు కారణాలను విశ్లేషించి రెండు నెలల్లో రికవరీ చేయించాలని కమ్యూ నిటీ కోఆర్డి నేటర్లు, వివోఏలను డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్ ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ కార్యాలయంలో.. స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది ఎక్కువ బకాయి కలిగిన 94 గ్రామ సంఘాలకు సంబంధించిన 44 మంది కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, 94 గ్రామ సంఘ సహాయకుల (వివోఏ)తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి 15 రోజులకు ఒకసారి సంబందిత సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, రికవరీలో ప్రతిభ చూపని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. నిధుల దుర్విని యోగం కు పాల్పడిన సిబ్బందికి శాఖపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా అందుకు కారణ మైన వారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్త్రీ నిధి జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ రమణారెడ్డి, స్త్రీనిధి మేనేజర్లు హాజరయ్యారు.

# మిన్నంటిన టిడిపి నేతల సంబరాలు

## మధ్యంతర బెయిల్‌పై చంద్రబాబు విడుదల





రాయచోటి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుకు న్యాయస్థానం బెయిల్ మంజూరు కావడంతోటిడిపి నేతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఫలితం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికి న్యాయస్థానాలను గౌరవిస్తుందని తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా మచ్చలేని నాయకుడు కాబట్టి ప్రజల్లో అశేషమైన ఆదరనణ లభిస్తుందన్నారు. పార్టీ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ శ్రేణులు టపాకాయాలు కాలుస్తూ ఆనందోత్సవాలు మద్య స్వీట్లు పంపిణీ చేశారు.

**మండీపల్లి భవన్ వద్ద అంబరాన్నంటిన సంబరాలు**

రాయచోటి పట్టణం ఎస్‌ఎస్ కాలనీలోని మండిపల్లి భవన్ ఎదుట రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడం పట్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 53రోజులు తరువాత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం పట్ల తెలుగుదేశం పార్టీలో ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. వైసిపి నాయకులు తాటాకూ చప్పుల్లుకు తెలుగుదేశం పార్టీ భయపడుతున్నారు. పార్టీ కార్యాలయం ఎదుట టపాకాయలు కాల్చీ స్వీట్లు పంపిణీ చేశారు.

**బెయిల్ రావడం పట్ల శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బెయిల్ రావడం పట్ల టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు మాండవ్య నది తీరాన ఉన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దివానే సాబ్ దర్గాకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలి : ఎమ్మెల్యే

రాయచోటి అక్టోబర్ 31, ప్రభాతవార్త

ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ మరియు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం రాయచోటి చిత్తూరు ప్రధాన రహదారి నుంచి దిగువ అబ్బవరం ఎంఐసి లేఅవుట్ కు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోడ్ల నిర్మాణాలు చేపడుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో రోడ్ల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ కూడా వేగవంతంగా జరుగు తోందన్నారు. రోడ్ల నిర్మాణాలు పూర్తయితే ఆప్రాంతం మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. ప్రస్తుతం రాయచోటి ప్రధాన రహదారి నుంచి దిగువ అబ్బవరం ఎంఐజి లేఅవుట్‌కు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులు పది కాలాలపాటు ఉండేటట్లు క్వాలిటీగా నిర్మించాలని సంబం ధిత కాంట్రాక్టర్కు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## రూ. కోట్ల విలువ చేసే

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ



బద్వేలు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

- ప్రజా అవసరాల స్థలాలన్ని కబ్జాదారుల కబంధ హస్తాలలోనే
- కబ్జాదారులకు రెవెన్యూ సిబ్బంది అండదండలు పబ్లిక్ పర్పస్ స్థలాలలో పట్టాలు ఎలా?
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు
- ప్రతి లేఅవుట్‌లో పబ్లిక్ పర్పస్ స్థలాలు కబ్జా

బద్వేలు, గోపవరం మండలాలలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైనప్పటకీ అధికారులు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదష్టకరం. ప్రజా అవసరాల కోసం ప్రతి లేఅవుట్‌లో 20 నుంచి 30 సెంట్ల వరకు ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటకీ వాటిని రక్షించడంలో రెవెన్యూ అధికారులు విఫలం కావడంతో నేడు ఆ స్థలాలలో భూ కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టి యదేచ్ఛగా కొనసాగుతున్నారు. ఒక్కసారి ప్రభుత్వ స్థలమని గుర్తించాక ఆ స్థలానికి ఎలా పట్టాలు, అనుబంధాలు ఎలా వస్తాయని ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి సర్వేనెంబరులోను పబ్లిక్ పర్పస్ కింద బడి, గుడి , వైద్యం లాంటి అవసరాల కోసం ముందు చూపుగా స్థలాలను అధికారులు పక్కన పెడితే వాటిని నేడు కబ్జాల కబంద హస్తాలలో ఇరుక్కని కోట్ల రూపాయల వ్యాపారాలు సాగించారు. బద్వేలులో ఎక్కడ చూసినా ముఠాలుగా ఏర్పడి కేవలం పబ్లిక్ పర్పస్థ స్థలాలను గుర్తించి అనేకమంది భూకబ్జాలకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదు. ఉదాహరణకు గోపవరం మండలంలోని మడకలవారి పల్లె గ్రామ రెవెన్యూ పొలం 954 సర్వేనెంబరులోని మహమ్మద్ కాలనీలో 12 సెంట్లు నాలుగు ప్లాట్లు ప్రజా అవసరాల కోసం అప్పటి అధికారులు స్థలాలు కనబరిస్తే నేడు వాటిని కబ్జా చేసి చుట్టూ నిర్మాణాలు చేపట్టి ఎవరూ రాకుండా వాటికి సీసీ కెమెరాలు నిర్మించిన సంఘటనలు లేకపోలేదు. ఇది జరగబట్టి నెలలు గడుస్తున్న ప్పటికీ రెవెన్యూ అధికారులలో ఎలాంటి చలనం లేదు. పేదవాడు 2 సెంట్లు స్థలం ఆక్రమిస్తే స్థలాన్ని కూల్చేంత వరకు నిద్రపోని రెవెన్యూ అధికారులు ఇంత దర్జాగా ఓ నాయకుడు ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేసి నిర్మాణాలు చేపట్టినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. దీనిని బట్టి చూస్తుంటే పేదవాడికి ఒక న్యాయం, ధనికుడికి, రాజకీయ నాయకుడికి ఒక న్యాయమా అని ప్రజలు మండిపడు తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారు ఎంతటివారైనా ఉపేక్షించమని చెప్పే రెవెన్యూ అధికారులకు 954 సర్వేనెంబరులోని స్థలాన్ని ఎందుకు ఇన్ని రోజుల నుంచి కాపాడుతున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. మున్సిపాలిటీకి కూత వేటుదూరంలో ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడమే కాకుండా ఆ నిర్మాణాలకు డోరు నెంబర్లు ఇచ్చారనే సమాచారం కూడా ఉంది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాకు గురవుతుంటే రెవెన్యూ సిబ్బంది చూసిచూడనట్లు వ్యవహరించడమే కాకుండా కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం. లేకపోతే ఇంత దర్జాగా నిర్మాణలు చేపడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో ప్రతి సర్వేనెంబరులో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయని వాటిని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని గతంలో ఎన్నోసార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కాలయాపన చేశారే తప్ప ఒక్కరిపైనా చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఇప్పటికి కూడా అనేక ప్రాంతాలలో అధికారుల హెచ్చరిక బోర్డును తొలగించి కబ్జాలు చేస్తున్నా రెవెన్యూ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోకపోతే రాబోయే రోజులలో ఒక్క సెంటు స్థలం కూడా ప్రజా అవసరాలకు దొరకదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పేదలందరికీ సంక్షేమ ఫలాలు

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష



కడప అక్టోబర్ 31, ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్‌బాష అన్నారు. మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమంలో భాగంగా...23వ డివిజన్ టి.విజయలక్ష్మి కార్పొరేటర్, ఇంచార్జ్ ఐస్ క్రీమ్ రవి రెడ్డి ఆధ్వర్యంలో నాగరాజుపేట ఐస్ క్రీం రవి అంగడి దగ్గర నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. 140వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమానికి అంజాద్‌బాషాకు 23 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా,23 డివిజన్ టి.ఇంచార్జ్ ఐస్‌క్రీమ్ రవిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమ గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొ రేటర్ 23 డివిజన్ టి.విజయలక్ష్మి కార్పొరేటర్, ఇంచార్జ్ ఐస్ క్రీమ్ రవి రెడ్డి , సీనియర్ నాయకుకులు సుభాన్ బాషా, నగర అధ్యక్షులు నారపు రెడ్డి సుబ్బా రెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు తోటకృష్ణ, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్, నాయకులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బిహెచ్ రహీం,గౌస్ పీర్, జయ చంద్రారెడ్డి, పసుపులేటి మనోజ్‌కుమార్, రాము, మనోజ్ ప్రభాకర్, అర్జున్, షామ్, సాబీర, మహిళా నాయకురాల్లు టి. వెంకటసుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, రత్నకుమారి, పసుపులేటి విజయకుమారీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయచోటి మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టి కృషి

### మున్సిపల్ సమావేశంలో ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అక్టోబర్ 31, ప్రభాతవార్త



రాయచోటి మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టి కృషి చేద్దామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.తొలుత సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్లపాటు కరోనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ సమయంలో ప్రజలకు తోడుగా నిలిచా మన్నారు. కరోన సేవలు అందించే ఆసుపత్రులలోనే రోగులకు అందుతున్న వైద్య సేవలును దగ్గరుండి చూసి రోగులకు ధైర్యాన్ని కల్పించా మన్నారు. రూ 30 లక్షలుతో ఆనందయ్య మందును పంపిణీ చేయించామన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది మాట్లాడుచుండడం చూస్తుంటే నవ్వొస్తోం దన్నారు. మ్యాని ఫెస్టోలోని హామీలన్నింటినీ జగన్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం, గ్రేడ్ 3గా ఉన్న మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో కరెంట్ బిల్లులు చెల్లించ లేక, కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితుల నుంచి ప్రతి నెల 31వ తేదీలోగా చెల్లించే స్థాయికి చేరుకున్నామన్నారు. 13,14వ ఫైనాన్స్ నిధులును సమర్థవంతంగా వినియోగించుకున్నా మన్నారు. మున్సిపాలిటీలోఅవినీతికి తావు లేకుండా, ఆదాయం కూడా పెరుగు తోందన్నారు. పట్టణంలో ఇళ్లపైనుంచి వెల్లు చున్న 33 కెవిలైన్‌ను తొలగించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖాధికారులను ఆయన ఆదేశించారు.

**ముమ్మరంగా అభివృద్ధి పనులు**

పట్టణంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుచున్నాయన్నారు. క్రికెట్ స్టేడియం, రూ 99 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం, కలెక్టర్ బంగ్లా కు భూమి పూజ, టిటిడికళ్యాణమండపం, వందపడకల ఆసుపత్రి, ఆర్‌టిసి బస్ స్టాండ్, ట్రాఫిక్ పోలీసుస్టేషన్, డిఎస్పి కార్యాలయం, రహదారుల విస్తరణ అభివృద్ధి పనులు జరుగుచున్నాయన్నారు. నారాయణ రెడ్డిపల్లె జగనన్న కాలనీ, ఏజి గార్డెన్‌ను మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకు వస్తామన్నారు. క్రికెట్ స్టేడియం ను త్వరితగతిన పూర్తి చేసి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలును నిర్వహించుకుందా మన్నారు.

**రాబోవు రోజుల్లో మరో పట్టణం తయారు అయ్యేలా చర్యలు**

రాబోవు రోజుల్లో రాయచోటి పట్టణంలో మరో పట్టణం తయారు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రణాళికా బద్దంగా, క్రమ బద్దంగా ఎంఐజి లేవుట్‌తో పాటు అన్ని కాలనీలులో అన్ని మౌలిక వసతులును కల్పిస్తున్నామన్నారు. రాజీవ్ స్వగృహ, నారాయణరెడ్డి గారిపల్లె జగనన్న కాలనీలలో కూడా మౌలిక వసతులును కల్పించి ఆదర్శ కాలనీలుగా అభివృద్ధి చేయ డం జరుగుతోందన్నారు. టవర్ క్లాక్ ఏర్పాటుకు ప్రయత్నమిస్తున్నామన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టిసారిం చాలన్నారు. పార్క్‌లును పలుచోట్ల ఏర్పాటు చేద్దామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహామాన్, కౌన్సిలర్లు పోలంరెడ్డి విజయ, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, కొలిమి హారూన్ బాష, సాదక్ అలీ, షబ్బీర్, ఫయాజ్ అహమ్మద్, గౌస్ ఖాన్, జయన్న నాయక్ పలు సమస్యలను పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు.

**నవంబర్ 8న జిల్లా వైఎస్ఆర్ మున్సిపల్ సభాభవనం ప్రారంభం**

రూ 2.40 కోట్ల నిధులుతో అధునాతన వసతులతో నిర్మించిన వైఎస్ఆర్ మున్సి పల్ సభాభవనం ప్రారంభానికి ముమ్మరంగా పనులు జరుగుచున్నాయి.ఈ మేరకు భవన నిర్మాణ పనులను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.

**మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఎంఎల్ఏ సానుకూల స్పందన**

మున్సిపల్ పారిశుద్ధ్యపు కార్మికుల సమస్యలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సానుకూల స్పందించారు. తమకు ఇళ్లపట్టాలు మంజూరు చేయించాలని పారిశుధ్యపు కార్మికులు కోరగా దరఖాస్తులు స్వీకరించి అర్హులకు ఇళ్ల పట్టాలు అందెల్సా చూడాలని మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్‌కు ఎంఎల్ఏ సూచించారు.






## చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై టిడిపి నేతల సంబరాలు

బద్వేలు, అక్టోబర్ 31 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి చంద్ర బాబును ఇబ్బంది పెట్టినప్పటికీ న్యాయం గెలిచిందని, అందుకే మా నాయకుడు బయ టకు వచ్చాడని బద్వేలు తెలుగు దేశం యువ నాయకులు రితేష్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు బెయిలుపై బయటకు రావడంతో యువనేత రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు. బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచి ఆనం దం వ్యక్తం చేశారు. యువనేత రితేష్‌రెడ్డి మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకు ఉన్నాయని, ఎన్ని కుటిల రాజ కీయాలు చేసినా చంద్రబాబును ఏమి చేయలేరని, నేడు న్యాయస్థానం ఆయనకు బెయిల్ ఇవ్వ డం ఎంతో శుభపరి ణామమన్నారు. 53 రోజులు మాన సికంగా అధినాయ కుడిని కుంగదీసే ప్రయత్నం జరిగిందని, ఎలాంటి కేసులు నిర్ధారణ కానప్ప టికి ఇన్ని రోజులు జైలులో ఉంచి పైశాచిక ఆనందం పొందారన్నారు. ప్రతి కార్యకర్త చంద్రబాబు కోసం ఎదురు చూడడమే కాకుండా కష్టపడి పార్టీకి అండగా నిలిచి సేవ చేస్తూ వారి రాకకోసం ఎదురుచూశారన్నారు. నిండు చంద్రు నిలా అధినాయకుడు ప్రజలలోకి వస్తున్నారని భావో ద్వేగానికి యువనేత రితేష్ గురయ్యారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కూడలిలో సంబరాలు జరుపుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే వైసీపీ ధ్యేయం

### గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం గడపగడప కార్యక్రమంలో భాగంగా 34 వ వార్డులో తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటింటికి చేరుతున్నాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏయే కుటుంబాలు ఎంత లబ్ది పొందాయో వారికి తెలియజేసి రాబోయే ఎన్నికలలో వైసీపీకి గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపైఐ ఉందన్నారు. ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా ప్రజల వద్దకే పాలనను తీసు కొచ్చేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అవినీతికి దూరం గా ప్రజలకు సేవలందిస్తూ వారి మన్ననలు పొందు తున్నారనే విషయం గమనించాలన్నారు. అంతేకాకుండా 34 వవార్డులో డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను కూడా త్వరలో పరిస్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ వెంకటక్రిష్ణారెడ్డి, వైసీపీ నాయకులు కేశవరెడ్డి, గానుగ పెంట రమేష్‌బాబు, కొండపల్లి సుబ్బారావు, బంగారు శ్రీన య్య, రామనబోయిన శ్రీనివాస యాదవ్,శింగసాని శివయ్య, డాక్టర్ శ్రీను, గోగుల నరసింహా, ప్రసాద్, ఆనంద రాజు, సుబ్బారెడ్డి, చెన్నయ్య, వీరాంజనేయులు, ఓబుళా పురం ఓబులేసు, శివ, సుబ్బరాయుడు, పలువురు సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిల్ మీట్‌లో అన్నీ ఏకగ్రీవ తీర్మాణాలే

### ఐదు నిమిషాల్లో ముగిసిన కౌన్సిల్‌మీట్



మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

మున్సిపల్ కౌన్సిల్ అత్యసర సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అంశాలన్నీ ఏకగ్రీవ తీర్మాణాలు చేశారు. మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశంజరిగింది. ఈసమావేశానికి కౌన్సిలర్లు అందరూ హాజరై అజెండాలో పేర్కొన్న అంశాలను ఆమోదిస్తూ సమావేశం నుండి వెళ్లారు. ఐదు నిమిషాల్లోనే సమావేశం ముగిసిందంటూ వెల్లడం జరిగింది. అయితే పాలకపక్షానికి చెందిన ఐదుమంది కౌన్సిలర్లు గిరజాసాయిశేఖర్‌రెడ్డి, మెబీనా, రజని, ప్రసాద్, గాంధీలు మాత్రం సమావేశాపు హాలులోనే ఉంటూ పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు అభివృద్ధి పనులకు సహకరించలేదంటూ ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. తమ వార్డుల్లో అధికారులు అభివృద్ధి విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ముఖ్యంగా మున్సిపల్ కమీషనర్ తమ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని కౌన్సిల్‌మీట్‌లో నిలదీశారు. ప్రజాసమస్యలను పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. రెండు నెలల తరువాత జరగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎట్టకేలకు ఐదు నిమిషాల్లో ముగింపు కావడం పట్ల చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలు

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



పట్టణంలోని బెంగుళూరు బస్టాండులో మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరా గాంధీ 39 వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, పీలేరు నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిసాహెబ్ అధ్యర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, డాక్టర్ ఎస్.కె.బాషా, మహబూబ్‌పీర్, మహమ్మద్‌అలీ, అల్లాభక్షు, సయ్యద్‌బేగ్, సోనూ, పవన్, రాజేష్, వినోద్, భయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి మాజీ జిల్లా అధ్యక్షులు సస్పెండ్

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ నుంచి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డిని సస్పెండ్‌చేస్తూ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మెన్ పాక వెంకటసత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన వీరు పార్టీ నాయకులుపైన అనుచిత అభ్యంతకర వ్యాఖ్యలతో పాటు అసభ్య పదజాలాన్ని వాడారని తెలియడం పట్ల నోటీస్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నోటీసుకు ఎలాంటి సంజాయిషీ రాకపోవడం పట్ల పార్టీ క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినట్లు భావిస్తూ పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని చర్చి ఆటోస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్, సివిల్ సప్లైగోడౌన్ వద్ద హమాలీల వర్కర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవం జరిపారు. ఈసందర్భంగా ఏఐటియుసి జిల్లా నాయకులు దేవా, రెడ్డప్ప, నాగరాజ, నరసింహులు మాట్లాడుతూ గత ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు గోరంగా వైఫల్యాలు చెందాయన్నారు. కార్మికులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు చెందాయలన్నారు. కార్యక్రమంలో నాయకులు మస్తాన్,అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్‌పై టిడిపి నాయకుల సంబరాలు



మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయడం పట్ల పట్టణంలో టిడిపి నాయకులు బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నీరుగట్టువారిపల్లెలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరిపారు. అదే విధంగా నిమ్మనపల్లె సర్కిల్‌లో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, ఎస్.ఎ.మస్తాన్, పఠాన్ ఖాదర్‌ఖాన్, మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్‌లు బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షసాధింపు చర్యతోనే చంద్రబాబును అరెస్టు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని కొనియాడారు.

## కూలీ హత్యకేసులో ముగ్గురి అరెస్టు

### వివాహేతర సంబంధమే హత్యకు కారణం



మదనపల్లెక్రైం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

టమోటా కూలీ హత్యకేసులో ముగ్గురి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఈ హత్యకు వివాహేతర సంబందమే కారణమని పోలీసులు తెలిపారు. మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. డిఎస్‌పి కథనం మేరకు పట్టణంలోని రామిరెడ్డి లేవుట్‌కు చెందిన వెంకటశివ రెండు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. అనుమానం వచ్చి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హత్య బాగోతం వెలుగులోకి వచ్చింది. హతుని భార్య రమణమ్మ కొద్దిరోజులుగా అదే ప్రాంతానికి చెందిన గంగాధర్ అలియాస్ గగన్ అనే యువకునితో వివాహేతర సంబంధం పెట్టుకొంది. ఈ విషయం భర్తకు తెలియడంలో తరచూ భార్యభర్తల మద్య గొడవలు జరిగేవి, వెంకటశివను హతమార్చాలని పథకం పన్నారు. పథకంలో భాగ్గంఆ ఆదివారం రాత్రి రమణమ్మ, గంగాధర్, ఇతని సోదరి బిందుప్రియలు కలిసి వెంకటశివ తలపై రోకలిబండతో దాడిచేసి, గొంతునులిమి హత్య చేశారు. ఈమేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపనట్టాగా అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. భార్య, ప్రియుడికి సహకరించిన బిందుప్రియపై కూడా కేసు నమోదు చేశారు. ఈకేసులో పరారీలో ఉన్న ఈ ముగ్గురిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మహబూబ్‌బాషా, ఎస్ఐ హరిహరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్..తెలుగు తమ్ముళ్ళ సంబరాలు

బి.కొత్తకోట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు అయ్యింది. మంగళవారం బి.కొత్తకోట పట్టణంలోని దిగువబస్టాండు, జ్యోతి బస్టాండులో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ నారాయణస్వామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ ఆధ్వర్యంలో సైకోపోవాలి సైకిల్ రావాలి అని చంద్రబాబు నాయకత్వం వర్ధిలాలని నినాదాలు చేస్తూ పసుపు జెండాలను ఎగురవేసి, ప్రజలకు స్వీట్స్ పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నారాయణస్వామిరెడ్డి, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు చకాన రాజా, రైతు సంఘం దేవుడు నాగరాజు, కుడుం రంజిత్, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు సురేంద్రబాబు, కుక్కల ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సిద్దప్పనాయుడు, మాజీ ఎంపిటిసి కొత్తపల్లె శీనా, బండి రమణ, ఆనంద్, గోపి, ఎండి మస్తాన్, మహేష్‌నాయుడు, దేవరింటి కుమార్, వెంకటనారాయణ, రెడ్డప్పనాయుడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం



బి.కొత్తకోట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవం జరిపారు. పిటిఎం రోడ్డులోని బెంగుళూరు రోడ్డులోని పెయింటర్స్ కాలనీలో ఆవిర్భాదినోత్సవం జరిగింది. ఈసందర్భంగా ఏఐటియుసి నాయకులు దేరంగుల వేమనారాయణ, మనోహర్‌రెడ్డిలు అమరవీరులకు ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు గోరంగా వైఫల్యాలు చెందాయన్నారు. కార్మికులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు చెందాయలన్నారు.కార్యక్రమంలో నాయకులు ఎస్.సలీంబాషా, బి.వేణుగోపాల్‌రెడ్డి, ఎం.అషరఫ్, ఎస్.తంబయ్యశెట్టి, చిన్నరెడ్డప్ప, షఫి, షంషీద్దీన్, నారాయణస్వామి, జవహర్‌బాబు, ఆంజి, రమేష్, శ్రీనివాసులు కిట్ట, గంగులప్ప పాల్గొన్నారు.

## యువకుడిపై హత్యాయత్నం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



ఓ యవకునిపై కొందరు యువకులు పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈసంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో జరిగింది. మండలంలోని రంగారెడ్డికాలనీకి చెందిన ప్రవీన్‌కుమార్(35) భవన కార్మికుడు. ఇదే ప్రాంతానికి చెందిన కుమార్, అంజి, మరికొందరు కలసి మంగళవారం రాత్రి ప్రవీణ్‌కుమార్‌తో గొడవ పెట్టుకొని పెట్రోల్‌పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు మంటలను ఆర్పివేసి బాధితుని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి చికిత్స అందించారు. సమాచారం అందుకొన్న తాలూకా పోలీసులు ఆసుపత్రికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. అయితే ప్రవీన్‌కుమార్ తాగొచ్చి తిడుతున్నాడని యువకులు బావించి హత్యాయత్నానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## రాష్ట్ర వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

రామసముద్రం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



మండలంలోని అరికల జడ్పిహైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం గురునాథం తెలిపారు. వీరు అండర్-14 జిల్లాస్థాయిలో గెలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. అరికల విద్యార్థులు మధులత, అనిత లు ఉమ్మడి చిత్తూరుజిల్లా తరపనున పాల్గొనడం జరుగుతుందన్నారు. వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## మిట్స్ రాష్ట్రీయ ఏక్తాదివాస్



కురబలకోట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలలో మంగళవారం ఎన్‌సిసి ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తదివాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖండ భారత నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్క భారతీయుల హృదయాల్లో పటేల్ స్థిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం విద్యార్థులచేత ప్రతిజ్ఞనుచేయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ తులసీరామ్‌నాయుడు, ఎన్‌సిసి అధికారి రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి వికాస్‌లో జాతీయ దినోత్సవ వేడుకలు




చిట్వేలి, అక్టోబరు 31 ప్రభాతవార్త

భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను మంగళవారం స్థానిక శ్రీ సాయి వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య మాట్లాడుతూ సర్దార్ ఇంగ్లాండ్‌లో బారిస్టర్ పట్టా పొంది స్వాతంత్ర్య సమరంలో పాల్గొని యోధుడిగా నిలిచారన్నారు. సంస్థానాలను విలీనం చేయడంలో అతనిపాత్ర అమోఘమన్నారు. రాజ్యాంగ రచనలో ప్రాథమిక హక్కుల కమిటీ ఛైర్మన్‌గా, మొదటి కేంద్ర హోంశాఖ మంత్రిగా, భారత ఉప ప్రధానిగా కొనసాగిన వల్లభాయ్ పటేల్‌కి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చిందన్నారు. విద్యార్థులు సర్దార్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షాజీభాస్కర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఈఓ కార్యాలయంలో శిక్షణా తరగతులు




కురబలకోట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

కురబలకోట ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం ఫీల్డ్ ఇన్స్‌స్టుగేటర్లకు శిక్షణాతరగతులను ఎంఈఓ ద్వారకనాథ్ నిర్వహించారు. ఈసందర్భంగా వచ్చే నెల 3నుంచి నిర్వహించే రాష్ట్ర ఎడ్యుకేషనల్ అచ్యూవ్‌మెంటు సర్వే పరీక్షలు నిర్వహించడానికి ఫీల్డ్ ఇన్విస్టిగేటర్స్‌కు ఈ పరీక్షలను ఎలా నిర్వహించాలన్న అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ పరీక్షలు 3, 6, 9 విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులు ఎంఈఓ-2 శ్రీనివాసులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## విభజన హామీ అమల్లో మోడీ ప్రభుత్వం ఘోర విఫలం

### నవంబరు 8న విద్యాసంస్థల బంద్ పోస్టర్ విడుదల

పీలేరు, అక్టోబరు 31 ప్రభాతవార్తః



అనేక పోరాటాలు 32మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయినటువంటి విశాఖకు ఫ్యాక్టరీ మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని యువజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండు చేస్తూ నవంబరు 8న వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు మద్దతిచ్చే సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలకు బంద్‌కు పిలుపునిచ్చారు. మంగళవారం పీలేరులోని ప్రముఖ కళాశాల వద్ద విద్యాసంస్థల బంద్‌కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీఎల్.వెంకటేష్ జక్కల వెంకటేష్, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు ఎన్టీఆర్ నఫీస్, ముబారక్, ఎన్‌ఎస్‌యుఐ శ్రీకాంత్, సంపత్, భాను ప్రకాష్, జనసేన నాయకులు పవన్‌కళ్యాణ్, తదితరులు మాట్లాడుతూ లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణ చేసి ఆదానికి అప్పగించే కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం కార్మికులు ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళన నవంబర్ 8 నాటికి 1000 రోజులవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు ఇచ్చే విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో బందు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన హామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాల అభివద్ధికి ఎలాంటి నిదులు కేటాయించకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను బాజాపా మోసం చేస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సమరశీల పోరాటానికి విద్యార్థి యువకులు సిద్ధం కావాలని అన్ని విధాలుగా మోసం చేస్తున్న బాజాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు విభజన హామీలు ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటు పరం అవుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు కూడా చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో విద్యార్థి యువ నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుని సొంత నిదులతో కంపచెట్లు తొలగింపు

పీలేరు, అక్టోబరు 31 ప్రభాతవార్తః



పీలేరు-చిత్తూరు జాతీయ రహదారిలోని కోళ్లఫారం నుంచి ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాల మార్గం మధ్యలో కంపచెట్లు భారీగా పెరిగి అవతల వైపు వచ్చే వాహనాలు ఇవతల వారికి కనపడకపోవడంతో ప్రమాదాలు జరిగాయి. దీన్ని గమనించిన యర్రగుంటపల్లె తెదేపా నాయకులు డాక్టర్ సందీప్‌రెడ్డి, శ్రావణిరెడ్డిలు, ఎం.అమరనాధరెడ్డి సేవా భావంతో తన సొంత నిధులతో ఆ మొక్కలను తొలగించారు. ఈకార్యక్రమంలో దేవులపల్లె గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



కలకడ, అక్టోబరు 31 ప్రభాతవార్తః

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్‌వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు చేసిన త్యాగాలను సంస్కరణలను గుర్తుచేసుకుని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఏపీడీ రవికుమార్, ఎంపీపీ శ్రీదేవిరవికుమార్, ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఏపీఓ చెన్నకేశవులు, మండల కన్వీనర్ మోహన్‌రాజా, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధిసిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు డిప్ ద్వారా బహుమతులు అందజేత

పీలేరు, అక్టోబరు 31 ప్రభాతవార్తః



స్థానిక డిపో మేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో ప్రయాణికులు పీలేరు- టి.సుందుపల్లె మార్గంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ప్రయాణికులు టిక్కెట్ల లో లక్కీడిప్ ద్వారా ఎంపికైన వారికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు దాత కోటపల్లె మార్గంలోని శ్రీమౌర్య కంటి ఆసుపత్రి వైద్యులు మౌర్యారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పీలేరు - టి.సుందుపల్లె మార్గంలో రజావుల్లా (టి.సముద్రం), యం.నబి(గర్నిమిట్ట), రమేష్(పీలేరు) సోమల-కలకడ మార్గంలో రహంతుల్లా(సోమల), శ్రీరాములు (మదనపల్లె), అనితాజ్(కలికిరి) డిప్‌లో గెలుపొంది బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు మేనేజరు సుబ్బమ్మ, టీఐ 2 రెడ్డెప్ప, టీఐ3 హనీఫ్, అసోసియేషన్ ప్రనిధులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నందలూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త



నందలూరు మండలం గ్రామ పంచాయతి పరిధిలోని పేటగడ్డ సమీపంలో ఉన్న మద్యం దుకాణం వద్ద చెరువు నీరు వెళ్లే కాలువలో రాజంపేట మండలం కారంపల్లె గ్రామానికి చెందిన ఎ.వెంకటేష్ (46) అనుమానాస్పద స్థితిలో మరణించి ఉన్న అతనిని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి రాజంపేట రూరల్ సిఐ పుల్లయ్య, నందలూరు ఎస్ఐ అబ్దుల్ జహీర్, ఎఎస్ఐ శంకర్‌నాయక్‌లు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు వారి కుటుంబ సభ్యులకు సమచారం ఇవ్వడం జరిగింది. వెంకటేష్ ముద్దనూరు మండలం బండలకుంట గ్రామ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ఆసుపత్రికి తరలించడం జరిగిందని, వివరాలు దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలియజేశారు.

## చంద్రబాబు బెయిల్ పట్ల తెలుగుతమ్ముళ్ల సంబరాలు

బద్వేలు అర్బన్ , అక్టోబర్ 31 ప్రభాతవార్త :



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంటు కేసులో మంగళవారం ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిలు చేయడంతో తెలుగు యువత కడప పార్లమెంటరీ ఉపాధ్యక్షులు జహంగీర్ బాష, ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాష (బిగ్‌బాస్) , కొత్తపు మునిరెడ్డి , యల్లారెడ్డి, రామసుబ్బారెడ్డి లతో పాటు పలువురు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అలాగే 21,22వ వార్డు ఇన్‌ఛార్జ మాచుపల్లె క్రిష్ణారెడ్డి, టీడీపీ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మిదేవిలతో పాటు పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు తినిపించుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జహంగీర్ బాష, ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాష (బిగ్‌బాస్) , పెద్దిరెడ్డి క్రిష్ణారెడ్డి, కొత్తపు మునిరెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు బెయిలు మంజూరు కావడం సంతోషకరమన్నారు. వైసీపీ వారు పెట్టిన అక్రమ కేసులో 53 రోజుల తర్వాత న్యాయస్థానం బెయిలు మంజూరుచేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా టడీపీ శ్రేణులు ఆనందోత్సవాలలో ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబును బయటకు రాకుండా ఎన్ని కుట్రలు చేసినా నేడు న్యాయమే గెలిచిందన్నారు. అనంతరం టీడీపీ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మిదేవి, 33 వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత, 25వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి శివమ్మ, 6వ వార్డు కౌన్సిలర్ సుధామణిలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఎలాంటి ప్రభావాలకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసులలో కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని, రాబోయే ఎన్నికలలో టిడిపి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు నేడు ప్రజలు చంద్రబాబుకు పట్టిన నీరాజనాలే నిదర్శనమన్నారు.

## ఎమ్మెల్యే, అడా ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజా సంఘాల నాయకులు

బద్వేలు అర్బన్ , అక్టోబర్ 31 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని కమలమ్మ కాలనీ లో నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం అభివద్దికి గాను 20 లక్షల రూపాయలు నిధులను కడప అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ సంస్థ నుంచి నిధులు కేటాయించినందుకు గాను అడా ఛైర్మన్ సింగాసిని గురుమోహన్, ఎమ్మెల్యే డాక్టర్ సుధలకు అంబేద్కర్ భవన అభివద్ధి కార్య నిర్వహణ కమిటి అధ్యక్షులు కూకట్లపల్లి మురళి, ప్రధాన కార్యదర్శి నుసిమి గౌసిపీర్‌లు కృతజ్ఞతలుతెలిపారు. ఇక్కడి భవనం అభివృద్ధిలో లేకపోవడం వలన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, గతంలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆమె రూ.15 లక్షలు మంజూరు చేశారని మరళా ఇప్పుడు అడానుంచి నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీలందరికీ ఇది గౌరవ ప్రదంగా తాము భావిస్తున్నామన్నారు. అనంతరం వారిని ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య సమితి నాయకులు బిసి. రమణ, భారత కమ్యూనిసు పార్టీ బద్వేలు రూరల్ కార్యదర్శి ఇమ్మానుయేల్, బీసీ సంఘం నాయకులు గురుమూర్తి, అనిల్, ఆవాజ్ కమిటి నాయకులు సత్తార్, అన్వర్‌బాష, దళిత చైతన్య ఫోరం రాష్ట్ర నాయకులు సొద్దల పెంచలయ్య, సామాజిక సేవకులు ఓఎస్‌వి. ప్రసాద్, పెన్షనర్స్ సంఘం నాయకులు కత్తి బ్రహ్మయ్య, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర నాయకులు పిచ్చయ్య , సంగటి చంద్రశేఖర్, గంగయ్య, ఇరుపోతు శ్రీనివాస్ వర్మ, ఈశ్వర్ చంద్రపాల్, జయ విజయరావు, చాట్ల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు రాక ఎపిలో ఆనందోత్సాహాలు

### పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం రాజమండ్రి సెంట్రల్ జైలునుండి కడిగిన ముత్యంవలే బయటకు వచ్చారని, ఆయన రాక ఆంధ్ర రాష్ట్రమేగాక ప్రపంచవ్యాప్తంగా ఎంతో సంతోషకర శుభదినమని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నరసింహప్రసాద్ కార్యాలయంలో కార్యకర్తలతో ఆయన టపాసులు కాలుస్తూ ఉత్సాహ ఆనందకేళిలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రానికి శుభదినమని, నిత్యం రాష్ట్రానికి సేవలందించే ఏకైక నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని, ఆయనపై ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా ఆయన దిగ్విజయంగా జైలు నుండి విడుదల అయ్యారని అన్నారు. ముఖ్యంగా ఆయన రాక రాష్ట్ర ప్రజల్లో ఎంతో విజయోత్సవాలు జరుగుతున్నాయని, ఆయన రాకకోసం రైల్వేకోడూరు పట్టణంలో సంబరాలు చేసుకోవడం జరిగిందని, అందుకే విజయవంతంగా కార్యకర్తలతో చిందులేస్తున్నానని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమాల్లో తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, అమర్, కూని చంద్రయ్య, మందపాటి శంకరయ్య, కస్తూరి దినేష్, హరి, చిగురుపాటి శంకర్, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం ఈనెల 8న విద్యా సంస్థల బంద్



రాజంపేట అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త

కడప ఉక్కు ఫ్యాక్టరి సాధన కోసం ఈనెల 8న జరిగే విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజేశఖర్, ఎఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గీతాంజలి కళాశాలలో కడప ఉక్కు ఫ్యాక్టరి సాధనకై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అన్ని రాజకీయ పక్షాలు కూడా ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకుందని, అదే చత్తీస్‌ఘడ్ ఉక్కు పరిశ్రమ మాత్రం ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా ప్రకటించడం చూస్తే ఆంధ్ర రాష్ట్రంపై బిజెపికి ఎంత ప్రేమ ఉందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు బిజెపి నేతలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఎందరో ప్రాణత్యాగాల వల్ల సాధించుకుందన్నారు. నవంబరు 8 నాటికి ఉక్కు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు చేస్తున్న దీక్షలకు వెయ్యి రోజులు అవుతుందన్నారు. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం కడప విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేయబోమని ప్రకటించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే కడప ఉక్కు ఫ్యాక్టరీతోనే యువతకు ఉపాది అవకాశాలు ఉంటాయన్నారు. బిజెపి నేతలు కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించేందుకైనా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎన్.నాగేశ్వర్, పృధ్వీ, లోకేష్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, జిల్లా ఉపాధ్యక్షులు రమణ, ఎఎస్ఐ జిల్లా కార్యదర్శి కోటేశ్వర్‌రావు, జిల్లా జాయింట్ సెక్రటరి బాల సుబ్రమణ్యం, ఎఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

పోరుమామిళ్ల, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో పోరుమామిళ్ల గ్రామ సర్పంచ్ యనమల సుధాకర్ 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కుబడిని తీర్చుకున్నారు. అలాగే పోరుమామిళ్లలోని తెలుగు తమ్ముళ్లు, టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అలాగే నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోశన్న ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సర్కిల్‌లో భారీ బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమాంహుసేన్, చెరకూరి చెన్నరాయుడు, వెంకటసుబ్బయ్య , సెట్టి వెంకటసుబ్బయ్య, కొండా క్రిష్ణారెడ్డి, ప్రొఫసర్ బాష, భైరవ ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు, కరిములా, మస్తాన్, రంతుల్లా , షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత, రక్షణకు ఆ దేశ సమైక్యత ఎంతైనా అవసరం

### ఎస్ బీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి

బద్వేలు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

దేశ సమగ్రత , రక్షణకు ఆ దేశ సమైక్యత ఎంతైనా అవసరమని ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అచంచలమైన స్ఫూర్తిని దూరదృష్టితో రాజనీతిజ్ఞతను, అసాధారణ అంకిత భావాన్ని మనం స్మరించుకోవాలన్నారు. జాతీయ సమైక్యత పట్ల ఆయన నిబ్బద్దత మనకు మార్గదర్శంగా ఉంటుందని , ఆయన సేవలకు మనం ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు డాక్టర్ దొర స్వామి నాయక్, ఈశ్వరయ్య, మహేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

బద్వేలు అర్బన్ , అక్టోబర్ 31 ప్రభాతవార్త :



ఆర్ఎంపీ వైద్యులు ప్రభుత్వం విధించిన నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రహాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పలు ఆర్ఎంపీ వైద్యశాలలను తనిఖీ చేశారు. నందిపల్లె, బద్వేలు పట్టణంలోని ఆర్ఎంపీ వైద్యశాలలను పరిశీలించి వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులకు ఆర్ఎంపీ వైద్యంపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. అలాగే ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, సూదులు, సెలైన్‌లు పెట్టరాదన్నారు. సర్టిఫికెట్లు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి : పంజం

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయం-3 నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొని వైద్యసేవల గురించి అందరికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నూకా మహేశ్వర్‌రెడ్డి, కొప్పుల శంకరయ్య, సర్పంచ్ శివయ్య, సచివాలయ సెక్రటరి హరిబాబు, డాక్టర్ రమేష్, సందీప్, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పథకాలే వైసిపికి శ్రీరామరక్ష

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



రామసముద్రం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

జగనన్న పథకాలే వైఎస్ఆర్ సిపికి రానున్న ఎన్నికల్లో శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం రామసముద్రంలో ఆపార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే రానున్న ఎన్నికల్లో వైనాట్ 175గా గెలుస్తాయని దీమా వ్యక్తం పరిచారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమకుమారి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, కేవవరెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ నందారెడ్డి, జింకాచలపతి, ఉదయ్‌కుమార్, శ్రీనివాసులురెడ్డి, భాస్కర్‌గౌడ్, కోలాహరినాథ్, క్రిష్ణమూర్తి, గోపన్న, ఆనంద, గంగాదర్‌నాయుడు, రాధారెడ్డి, ప్రకాస్, సృజనమూర్తి, రెడ్డివీరగౌడు, ఉదయ్, రెడ్డప్ప, మస్తాన్, ఆదినారనాయణ, క్రిష్ణప్ప నారాయణస్వామి, శివ, అంబరీస్, తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రంలో టిడిపి సంబరాలు



రామసముద్రం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో ఆపార్టీ శ్రేణులు మంగళవారం రామసముద్రం మండలంలో సంబరాలు జరుపుకొన్నారు. బస్టాండు కూడలిలో చెంబకూరు, రామసముద్రంలతో పాటు పలు గ్రామాల్లో బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు విజయగౌడ్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు విజయగౌడు, చిన్నుస్వామి, క్రిష్ణ, స్వామి, రామ్మూర్తి, ప్రశాంత్‌రెడ్డి, చెంగారెడ్డి, బండ్ల జనశివశంకర్, జయకుమార్‌శెట్టి, శ్రీకాంత్, హోటల్ నారి రమణప్ప, వాహీద్, జావేద్, చాను,సలీం, వాల్మీకి కిట్ట, డాక్టర్ శివ, ఎల్‌శివ. కట్ట గోపాలక్రిష్ణ, డిష్ క్రిష్ణప్ప నాయకులు పాల్గొన్నారు.

## మాదా రెడ్డన్న మృతికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్లు

చిన్నమండెం, అక్టోబర్ 31(ప్రభాతవార్త):



మండలంలోని వండాడి గ్రామం కదిరివాండ్లపల్లెకు చెందిన మాదా రెడ్డన్న సోమారం మృతిచెందారు. మంగళవారం ఉదయం కదిరివాండ్లపల్లెలో మాదా రెడ్డన్న భౌతికకాయాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డిలు సందర్శించి నివాళులు అర్పించారు. అతని మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వీరి వెంట సర్పంచ్ ముసల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపాలి

### నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశంలో జాతీయనేత నల్లారి



పీలేరు,అక్టోబరు 31 ప్రభాతవార్తః

కలికిరిలో క్షేత్రస్థాయిలో ఓటరు జాబితా ప్రకారం పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఓట్లు ఉన్నాయా లేదా, మార్పులు, చేర్పులు సరిచేసుకోవాలని, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కోరారు. తమ స్వగ్రామం నగిరిపల్లెలో నియోజకవర్గ స్థాయిలో మండల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, బూతు ఏజెంట్లు గ్రామకమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పట్టణ, గ్రామ కమిటీ సభ్యులకు నూతన ఓటర్ల జాబితా ముసాయిదా అందరికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామాల్లో ఓటర్ల అభ్యంతరాలు, అవకతవకలు ఉంటే బూతుల వారిగా బీఎల్ఓ ల దష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని ప్రతిరోజు బీఎల్ఓలతో కలిసి ప్రతి ఓటరుని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. లేని పక్షంలో అవసరమైతే ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పదిరోజుల్లో పూర్తిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెదేపా శ్రేణులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, నల్లారి అబిమానులు పాల్గొన్నారు.

## దేశానికి ఎనలేని సేవలు చేసిన ఇందిరాగాంధీ, సర్దార్ పటేల్



వేంపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :

భారతదేశానికి ఎనలేని సేవలు చేసిన మహోన్నతులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఏఐసీసీ మాజీ సభ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి కొనియాడారు. ఇందిరాగాంధీ వర్ధంతి, పటేల్ జయంతి సందర్భంగా వేంపల్లెలో మంగళవారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం 20సూత్రాల పథకం ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. 15ఏళ్లు దేశ ప్రధానిగా, ఏడేళ్లు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దేశ సమగ్ర, సమైక్యతకు విశేష కృషి చేశారన్నారు. అలాగే హైదరాబాద్, తదితర 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి విశాల భారతదేశ నిర్మాణానికి కృషిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, రామక్రిష్ణ, నరసింహారెడ్డి, ఉత్తన్న, వేమయ్య, సుబ్బరాయుడు, బద్రి, రాఘవయ్య, రఫి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారెడ్డి సేవలు ఎనలేనివి



వేంపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :

వేంపల్లెలోని ప్రాథమిక పాఠశాల(మెయిన్) ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న సింగారెడ్డి నరసింహారెడ్డి సేవలు ఎనలేనివని ఎంఈవోలు వీరారెడ్డి, స్టాలిన్ ఐజాక్‌లు పేర్కొన్నారు. మంగళవారం ఆ పాఠశాలలో నరసింహారెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథితులుగా హాజరైన వారు మాట్లాడుతూ నరసింహారెడ్డి పాఠశాలకు సమయపాలన పాటిస్తూ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా ఎస్టీయూ రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసేవాడని చెప్పారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు పెన్సిళ్లు, నోటు పుస్తకాలు, తదితర విద్యాసామాగ్రిని ప్రతి ఏడాది పంపిణీ చేసేవాడని తెలిపారు. పాఠశాల ఆవరణలో ప్రతిరోజు శుభ్రం చేయించి మొక్కలకు నీరు పోయించేవారన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు బోధన అందించేవారని చెప్పారు.అనంతరం పదవీ విరమణ పొందిన నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనేది సహజమైందని, అని నా జీవితకాలం సగం సమయం సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. భవిత కేంద్రం సిబ్బంది అబ్దుల్ ఖాదర్, కవిత, మాధవి, యశోద, సుజాత, సీఆర్పీలు సూర్యకుమారి, నాగరాణి, కల్యాణి, వైఎస్ఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సంగమేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు వెంకటరామిరెడ్డి, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల రూరల్, అక్టోబరు 31, ప్రభాతవార్త :



వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి కుటుంబాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మంగళవారం ఉదయం పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే.. గత నెలలో ఎంపీపీ మామ, వేముల మాజీ సర్పంచి చల్లా వెంకటయ్య మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టరు చల్లా శివక్రిష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ లింగాల రామలింగారెడ్డితో కలిసి బచ్చయ్యగారిపల్లెలో ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చల్లా వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

గాలివీడు, అక్టోబర్ 31(ప్రభాతవార్త):



మండలంలోని అరవీడు గ్రామం చిన్నమాలపల్లెలో అట్రాసిటీ కేసుపై రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా బుధవారం దర్యాప్తు చేపట్టారు. నరిమడుగు అప్పల్ల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన పూల ఆంజనేయులుపై అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న డీఎస్పీ ఇరువర్గాల మధ్య జరిగిన సంఘటనపై గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అప్పల్లపై జరిగిన దాడి స్థలాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు గాలివీడు ఎస్ఐ వెంకటశివకుమార్ సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ దక్కడంతో సంబరాలు

చిన్నమండెం, అక్టోబర్ 31(ప్రభాతవార్త):



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంగా మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలలో భాగంగా బాణసంచాలు పేల్చి స్వీట్లు తినిపించుకుని చంద్రబాబు నాయకత్వం, లోకేష్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో హోరెత్తించారు. 53 రోజుల తర్వాత చంద్రబాబు విడుదల కావడంతో ఏదైతే పట్టుదలతో ఉన్నాడో న్యాయం గెలవాలని నిరూపించి బయటికి వస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు రాజకీయాలు నోరు అదుపులో పెట్టుకొని కుళ్ల రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహిద్‌ఖాన్, రాంప్రసాద్‌నాయుడు, చంద్రయాదవ్, సాదిక్, ఫారుఖ్, తంజీద్, అంజి, శివ, లక్ష్మయ్య, చిన్న, కృష్ణారెడ్డి, మల్లు రెడ్డి గోపాల్, నాగభూషణ, రాజా, రామమూర్తి, సిద్దయ్య, ఆదెన్న, రామయ్య, సమీర్, గౌస్‌ఖాన్, నారాయణ, షాబుద్దీన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

చిన్నమండెం, అక్టోబర్ 31(ప్రభాతవార్త):



మండల కేంద్రంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, ఎంఈఓలు, ఎంపీటీసీలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఏక్తా దివస్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అంతకు మునుపు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు.

## బాబుకు బెయిల్ రావడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు



గాలివీడు, అక్టోబర్ 31(ప్రభాతవార్త):

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 53 రోజుల తరువాత బాబు బెయిల్‌పై వచ్చిన ఆనందంతో గాలివీడు పట్టణం బస్టాండు గేటు నాలుగు రోడ్ల కూడళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో హోరెత్తించారు. చంద్రబాబు ఏదైతే పట్టుదలతోఉన్నాడో న్యాయం గెలవాలని అదే విధంగా భవిష్యత్తులో కూడా పూర్తి స్థాయి కేసుల నుండి కడిగిన ముత్యంలా ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడతారన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ వైకాపా నాయకులు కక్షపూరిత రాజకీయాలు మానుకొని ప్రజా సమస్యలపైన దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## మరుగు కాలువకు మరమ్మతులు

గాలివీడు, అక్టోబర్ 31(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని స్థానిక గౌతమ్ పాఠశాలకు వెళ్లే మార్గంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న మరుగు కాలువను స్థానిక వైకాపా నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సగినాల శ్రీనివాసులు రూ.10వేలు వెచ్చించి తన సొంత నిధులతో మరమ్మతులను పూర్తి చేయించారు. గత కొన్ని రోజులుగా మరుగు కాలువ కుంగిపోవడంతో అదే మార్గంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు స్థానికులు తీవ్ర అవస్థలు పడ్డారు. వెంటనే స్పందించిన వైకాపా నాయకుడు శ్రీనివాసులు జేసీబీ రవి సహకారంతో జేసీబీ యంత్ర సాయంతో కాలువలోని మట్టి పూడికలను తొలగించి కాంక్రీట్ సిమెంట్ దిమ్మను అమర్చి మరమ్మతులు పూర్తి చేయడంతో రాకపోకలు సుగుమయ్యాయి. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబు మధ్యంతర బెయిలుపై చిట్వేలి టిడిపి నాయకుల సంబరాలు



చిట్వేలి, అక్టోబరు 31 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టు మంగళవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో చిట్వేలి టిడిపి శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. ఆర్‌టిసి బస్టాండ్ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున బాణాసంచ పేల్చి నిజం గెలిచింది, న్యాయం గెలిచింది, అన్యాయం ఓడింది అంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కక్షపూరిత అరెస్టులతో మా నాయకుడిని బంధించారని ఇప్పటికీ నిజాలను నిరూపించలేక ఊరుకున్నారన్నారు. అంతిమంగా రాబోవు తీర్పులో టిడిపిదే విజయమని వారు ధీమా వ్యక్తం చేశారు. జై చంద్రబాబు జై తెలుగుదేశంపార్టీ అంటూ నినాదాలు చేసి పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజులునాయుడు, మన్నూరు సత్యనారాయణ, యువ నాయకులు కాకర్ల నాగార్జున, జనసేన నాయకులు మాదాసు నరసింహా, శివ, కంచర్ల సుధీర్‌రెడ్డి, టిడిపి నాయకులు దుగ్గిన వెంకటయ్య, కాకర్ల కోటేశ్వరరావు, వెంకటేష్, ధనుంజయ్య, తమ్మిశెట్టి శ్రీను, తుంగా పిచ్చయ్య, పెరుగు వెంకటసుబ్బయ్య, మాచిన రవీంద్ర, షబ్బీర్‌అలీ, అద్భుత్‌కుమార్, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం



చిన్నమండెం, అక్టోబర్ 31(ప్రభాతవార్త):

స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నిజాం లాంటి మొండి స్వదేశీ సంస్థానాలను స్వతంత్ర భారతావనిలో విలీనం చేసి ఐకమత్యాన్ని చాటి సమున్నత భారతదేశాన్ని నిర్మించిన అగ్రణ్యుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని ఆయనను సంస్కరించుకునే భాగ్యం ఈ నాటి ప్రాముఖ్యత అని ప్రిన్సిపల్ రమేష్ అభివర్ణించారు. నేటి విద్యార్థులు కూడా కుల, మత, వర్గ, లింగ వివక్షలను విడనాడి ఐకమత్యాన్ని చాటాలని ఐక్య ప్రతిజ్ఞను ఎన్ఎస్ఎస్ పీఓ నవీన్‌కుమార్ చేయించారు. ఈ సందర్భంగా చిత్రలేఖన, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలతో రాజంపేటలో తెలుగుదేశం సంబరాలు

### బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జగన్‌రాజు



రాజంపేట అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త

ఆలస్యమైనా న్యాయం గెలిచింది... ధర్మం నిలబడింది... చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై జైలు నుంచి విడుదల కావడం రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశీస్సులతోనే జరిగిందని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం చంద్రబాబుకు బెయిల్ వచ్చిన వెంటనే రాజంపేటలో తెలుగుతమ్ముళ్లు పెద్దఎత్తున బాణాసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. జాతీయ రహదారిలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు నిలువెత్తు పూలమాల వేసి జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి, గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, మాజీ అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, న్యాయవాది నాగా సుధాకర్‌రెడ్డి, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య, తెలుగుదేశం నాయకులు మేడికొండ రవి, బాపనయ్యనాయుడు, వైబిఎన్‌పల్లె సురేష్, గన్నే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద అసెంబ్లి ఇన్‌ఛార్జి చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో బాణాసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అద్దెపల్లె ప్రతాప్‌రాజు, పొందూరు కొండయ్యనాయుడు, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు కార్యాలయం వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో యెద్దల విజయసాగర్, గుగ్గిళ్ల చంద్రమౌళి, నాగేంద్ర, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట రైల్వేస్టేషన్‌లో అయ్యప్ప భక్తులు సంబరాలు

రాజంపేట అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త



రాజంపేటలో జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం నుంచి స్టాపింగ్ ప్రారంభం కావడంతో అయ్యప్ప భక్తులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక రైల్వేస్టేషన్‌కు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌తో కలిసి రైల్వేస్టేషన్‌కు చేరుకుని రైలు డ్రైవర్‌కు స్వీట్ ప్యాకెట్ అందజేశారు. రైలు స్టాపింగ్ రావడంలో కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్‌ను సన్మానించారు. ఇంకా మిగిలిన రైళ్లు కూడా రాజంపేటలో ఆగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప ప్రచారసభ ప్రధాన కార్యదర్శి ఏనుగుల బాలాజి, రాజంపేట అయ్యప్ప సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, కొత్తపల్లె నాగరాజు, సత్యా గురుస్వామి, బిజెపి నేతలు క్రిష్ణయాదవ్, పోతుగుంట నాగేశ్వరరావు, షబ్బీర్‌అహ్మద్, పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది - బాబుకు బెయిల్ వచ్చింది

నందలూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన స్కిల్స్ డెవలప్‌మెంట్ కేసులో నిజాలు నిగ్గు తేలాయని 53 రోజుల్లో జైల్లో ఉంచిన ఆయనపై చేసిన ఆరోపణలు ఒకటి కూడా రుజువు చేయలేదని ప్రభుత్వం కక్ష్యపూరిత రాజకీయాలకు ఇది నిదర్శనం కాదా అని రాజంపేట తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని సమస్యలు ఎత్తిచూపుతున్న వారిపై అక్రమ కేసులను బనాయించడం మామూలుగా మారిపోయిందని ఆయన అన్నారు. సిఐడి వాళ్లు బాబు అరెస్టులు చూపిన మక్కువ కోర్టుకి సాక్ష్యాలు సమర్పి ంచడంలో ఎందుకు చూపలేకపోయారని ప్రభుత్వం చేతిలో అధికారులు కీలుబొమ్మలాగా మారిపోయారని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు అంటే దేశంలోనే అభివృద్ధికి మారుపేరని ఆయన పైన పెట్టిన ఈ అక్రమ కేసులు నిలవడం అసాధ్యమని ఎప్పటికైనా నిజాలే గెలుస్తాయని మరోసారి రుజువైందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం



రామపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం అని ఎంఇఓలు రామకృష్ణుడు, జయచంద్రలు అన్నారు. మండలంలోని నీలకంఠావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉమ్మడి కడప జిల్లా అండర్ 14,17 త్రోబాల్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పిడి నరేంద్రకుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో త్రోబాల్ గేమ్స్‌లో జిల్లా వ్యాప్తంగా 480 మంది బాలబాలికలు క్రీడల్లో పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయినట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో అండర్ 17లో రాయచోటి బాలురు విన్నర్‌గా, రన్నర్‌గా జమ్మలమడుగు బాలురు ఎంపికయ్యారన్నారు. అండర్ 14 విన్నర్‌గా రాయచోటి బాలురు, రన్నర్‌గా జమ్మలమడుగు బాలురు ఎంపికయ్యారన్నారు. బాలికల జట్టులో అండర్ 17 విన్నర్‌గా జమ్మలమడుగు బాలికల జట్టు, రన్నర్‌గా రాయచోటి, అండర్ 14 బాలికల జట్టు జమ్మలమడుగు విన్నర్‌గా, రన్నర్‌గా రైల్వేకోడూరు బాలికలు గెలుపొందినట్లు వారు తెలిపారు. ఈ క్రీడా పోటీలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, పిడీ నరేంద్రకుమార్‌రెడ్డి, సర్పంచ్ అయూబ్ ఆలిఖాన్, పిఆర్‌టియూ ప్రధాన కార్యదర్శి రామచంద్ర క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడిలు శ్రీనివాసులు, ఎర్రన్న, వీరనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్ళులో తెలుగుతమ్ముళ్ళు సంబరాలు



కురబలకోట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో తెలుగుతమ్ముళ్ళు మంగళవారం అంగళ్ళు బస్టాండులో సంబరాలు నిర్వహించారు. అంగళ్ళు కూడలిలో భాణసంచాపేల్చి,స్వీట్లును పంచిపెట్టారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలు కార్యకర్తలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, రుద్రా బాలక్రిష్ణ, మోహన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, తిమ్మరాయుడు, కేసి.రామచంద్ర, లక్ష్మన్న, ఆనంవల్లి తదితరులు పాల్గొన్నారు.